POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّ اَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 2

వార్షిక చందా 300/-రూ॥

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంచిక 16

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

20 ఏప్రిల్ 2017, 22 రజబ్ 1438 హి.ఖ, 20 షహాదత్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్ హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**మీలో ఎవరైతే తన సోదరుని తప్పలను అధికముగా క్షమించునో వారే అధిక గౌరమునకు అర్హులగుదురు. మొండి వైఖరిని ప్రదర్శించుతూ క్షమించని వాడు దురదృష్ట వంతుడు. అతనికి నాతో ఎలాంటి సంబంధము లేదు. దేవుని శాపం పట్ల అధికముగా భయపడుము. అతడు పవిత్రుడు, అభిమాన వంతుడు.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

మీ ఉనికిలో సంపూర్ణ మార్పు రావలెనని అల్లాహ్ ఆశించుచున్నాడు, అంతేగాకా అతడు మీ నుండి ఒక మరణంను కోరుచున్నాడు, ఆ తరువాత మీకు ఒక నూతన జీవితంను ప్రసాదించును. కావున మీరు త్వరగా పరస్పరం సంది చేసుకొనుడు, తమ సోదరులను, వారి తప్పులను క్షేమించుము. ఎందుకనగా తమ సోదరులతో సంది చేసుకోనుటను ఇష్టపడని వ్యక్తి దుష్టుడు, అతడు వేరు చేయబడుదురు. ఎందుకనగా అతడు ఎడబాటును ఆశించుచుండును. నీవు నీ కోరికలన్నింటిని పూర్తిగా వదిలి వేయుము. పరస్పర అసంతృప్తిని వీడుము. నీజాయితి పరుడివైనా కూడ అసత్యవంతుని వలే భయపడుము. ఫలితముగా నీవు క్షమించబడుతావు. మనోవాంచల మోసం నుండి బయటపడుము, ఏ ద్వారము నుండి నిన్ను పిలువబడునో వాటిలో నుండి ఒక్క వాంచ మిగిలి యున్నను నీవు ఆ ద్వారము నుండి వెళ్ళ జాలవు. దేవుని నోటి నుండి వెలువడగా, వాటిని నేను చెప్పినను ఈ విషయాలను స్వీకరించని వ్యక్తి ఎంతటి దుర్మార్గుడో, ఒకవేళ నీవు దైవ సన్నిదిలో ఆమోదింపబడాలని కోరుకున్నచో మీరు పరస్పరం ఒకే గర్భం నుండి జన్మించిన సోదరుల వలే కలసిమెలసి యుండుము. మీలో ఎవరైతే తన సోదరుని తప్పులను అధికముగా క్షమించునో వారే అధిక గౌరమునకు అర్హులగుదురు. మొండి వైఖరిని ప్రదర్శించుతూ క్షమించని వాడు దురదృష్ట వంతుడు. అతనికి నాతో ఎలాంటి సంబంధము లేదు. దేవుని శాపం పట్ల అధికముగా భయపడుము. అతడు పవిత్రుడు, అభిమాన వంతుడు.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 12)**

15) అనువాదము:- అల్లాహ్ అతని ప్రవక్తకు విరుద్దముగా వున్న వారికి నరకాగ్ని లభించును దానిలో అతడు వుండునని ఇది గొప్ప అవమానమని వారికి తెలియాదా? ( అత్తౌబా: 63)

ఇప్పుడు చెప్పండి మియాం అబ్దుల్ హఖీం ఖాన్ ఈ సూక్తిపై మీ అభిప్రాయం ఏమిటి? అల్లాహ్ తాలా యొక్క ఈ ఆదేశాన్ని స్వీకరించెదవా? లేకా దైర్యంను ప్రదర్శించుతు ఈ సూక్తులలో తెలిపిన అపకార శపథమును నీ తలపై వేసుకొందువా?

16) అనువాధము: అల్లాహ్ ప్రవక్తల ద్వారా ప్రజలతో ప్రమాణము చేయించిన (సందర్భమును జ్ఞపకము చేసుకొనుము) నేను పవిత్ర గ్రంధము, జ్ఞానము, మీకు ఉపదేశించిన తరువాత ఒక ప్రవక్త వచ్చి మీకున్న జ్ఞానమును " నేను సమగ్రము చేయుదును" అన్నప్పుడు మీరతనిని విశ్వసించి అతనికి సహాయము చేయుము. ఇంకను అతడు ఇట్లు అనెను. " ఈ విషయమును నేను మీపై మోపిన బాధ్యతను స్వీకరించుచున్నారా?". వారిట్లనిరి." మాకు అంగీకారమే" అతడు అనెను, " సాక్షిగా నుండుము. నేను సాక్షులలో ఒకనిగా మీతో నుందును"

(ఆలే ఇమ్రాన్: 82)

ప్రవక్తలు వారి వారి సమయంలోనే పరమపదించిరి. ఈ ఆదేశము అనగా ఎప్పుడైన ఆ ప్రవక్త అవతరించినప్పుడు మీరు వారిని తప్పకుండా స్వీకరించుము. లేనిచో మీరు తప్పకుండా సమాధానంను ఇవ్వవలసి యుండును. అని ప్రతి ప్రవక్త యొక్క సమాజంనకు ఆదేశించడమైనది. అర్ధ మౌల్వి వలన విశ్వాసం ప్రమాదంలో పడినట్లు, మియాం అబ్దుల్ హఖీం ఖాన్ కేవలం వాడిపోయిన ఏకేశ్వరోపాసనం వలన సగటు మానవుడు విముక్తి పొందగలడా? అలా అయినచో మరి అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ను విశ్వసించకుండా కేవలం దైవత్వంను విశ్వసించిన వారితో ఎందుకు సమాధానంను ఆశించుచున్నాడు.

ఇదియే గాకుండా తౌరాత్ లోని ఇస్తస్నా అధ్యాములోని 17 విభాగంలో ఒక సూక్తి ఇలా గలదు: ఏ వ్యక్తి అయితే చివరి కాలపు ప్రవక్తను విశ్వసించడో నేను అతనితో ప్రతికారం తీర్చుకొందును. కావున కేవలం దేవుడిని విశ్వసించినచో చాలు అనుకున్నప్పుడు మరి ఇలాంటి ప్రతి కారం ఎందుకు? దేవుడు తన వాక్కును మర్చిపోయినాడా? నేను మిక్కిలి ఆధారం కొరకు ఖుర్ఆన్ షరీఫ్ సూక్తులు గాకుండా ఇతర సూక్తులను ప్రవేశపెట్టడం జరిగినది. లేనిచో పవిత్ర ఖుర్ఆన్‌లోనే ఇందుకు సంబంధించిన అనేక సూక్తులు గలవు. అంతేగాకుండా ఖుర్ఆన్ షరీఫ్ కూడ ఈ సూక్తులతోనే ప్రారంభమగుచున్నది. " ఇహ్దినస్స్ సిరాతల్ ముస్తఖీమ్, సిరాతల్లజీనా అన్ అమ్‌తా అలైహిం" అనగా ఓ మా ప్రభువా ! నీవు నీ అనుగ్రహంను, బహుమానములను అందించిన ప్రవక్తల, సందేశహరుల మార్గములో మమ్ము కూడ నడుపించుము.

ఇప్పుడు ఈ సూక్తిని చూడుము. ప్రతి రోజు ఐదు పర్యాములు నమాజ్‌లలో చదువుతూ ఉంటాము. దేవుని ఆధ్యాత్మిక బహుమానములైన, దైవప్రేమ, దైవఅవగాహాన కేవలం ప్రవక్తలు, సందేశహరుల వలనే మనకు లభించును. మరే విధముగా మనకు లభించవు. మియాం అబ్దుల్ హఖీం ఖాన్ నమాజ్‌లు చేయుచున్నాడో? లేదో? కూడ నాకు తెలియడం లేదు. ఒకవేళ చదువే వాడే అయినచో ఈ సూక్తి యొక్క అర్ధం తెలువకుండా ఉండదని నా భావన, ఒకవేళ వారి దృష్ఠిలో కేవలం దేవున్ని విశ్వసించడమే చాలినచో నమాజ్‌లు సల్పవలసిన అవసరం ఏమి యున్నది?. నమాజ్ అనునది ప్రవక్త గారి ఆరాధనలలో ఒక రకమైన ఆరాధన, ప్రవక్తను అనుసరించ వలసిన అవసరం లేనప్పుడు మరి వారు నేర్పిన నమాజ్‌ను ఎందుకు సల్పుచున్నారు. అతని దృష్టిలో బ్రహ్మను ఆరాధించేవారు కూడ విముక్తిని పొందెదరు. వారు కూడ నమాజ్‌లు సలుపుచున్నారా? వాస్తవానికి అతని దృష్ఠిలో ఒక వ్యక్తి ఇస్లాం నుండి భ్రష్టత్వంను స్వీకరించిన తరువాత కూడ కేవలం అతని వాడిన దైవత్వ సిద్ధాంతము వలన కూడ విముక్తి పొందగలడు. అదే విధముగా యూదులు, క్రైస్తవులు, ఆర్యులు మొ॥లగు వారందరు కూడా ఇస్లాంను తిరస్కరించినను, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో శత్రుత్వం కల్గినవారు కూడ కేవలం ఏకేశ్వర వాదం కల్గినందునే విముక్తి పొందెదరనే నమ్మకం గలదు. అలా అయినచో దాని అర్ధం, నమాజ్ వృదా, ఉపవాసములు నిష్ప్రయోజనమైనవి. కాని ఒక విశ్వాసికి కేవలం ఈ ఒక్క సూక్తియే చాలును. దీని ఈ సూక్తి ద్వారనే మనకు తెలియునది ఏమనగా ఆధ్యాత్మిక సంపధకు యజమానులు కేవలం ప్రవక్తలు, సందేశహరులు మాత్రమే, వారిని అనుసరించడం వలనే ప్రతి ఒక్కరికి ఆ సంపధలో నుండి భాగం లభిస్తుంది. **(రూహాని ఖజాయిన్, సంపుటి 22, పుట 133-136)**

☆☆☆☆☆

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం:-

శ్రోతలారా ! ఖుర్‌ఆన్ మజీద్‌లోని కొన్ని ఆయత్‌లు ప్రథమంగా సయ్యద్‌నా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, ఖలీఫాలను ఉద్దేశించినవి. ఈ ఇరువురిలో ఏ ఒక్కరు లేకపోయిననూ ముసల్మానుల జీవితాలలో ఆధ్యాత్మిక, ధార్మికంగా పెద్ద లోటు ఏర్పడును. దీనిని మరెవ్వరు పూడ్చలేరు. ఈ ఆయత్‌లు హ॥రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకే పరిమితమని భావించలేము. ప్రళయ దినము వరకు ఉండవలసిన గ్రంథంలో ప్రస్తావించుటయే ప్రస్తుతం కూడా అటువంటి వారు యుండాలని నిరూపిస్తుంది. అల్లాహ్ తాలా దీనినే ఇట్లు తెలిపెను.

**<u>అనువాదం :</u>** ఓ ప్రవక్తా వారిని పవిత్రులుగా చేయుటకు వారి ధనము నుండి దానము తీసుకొనుము. వారి అభివృద్ధిని సుగమం చేయుము. మరియు వారికై దుఆలు చేయుము. ఎందుకనగా నీ దుఆలు వారి సంతృప్తికి కారణమగును.

దైవాజ్ఞ ప్రకారం దానములు తీసుకుని వారిని పవిత్రులను చేయు హక్కు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి ఖలీఫాలకే కలదు. ఈ యుగంలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండవ అవతరణ స్వరూపి హ॥రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వారి ప్రతి ఖలీఫాకు కలదు. వాస్తవానికి ఖలీఫాలే దానములను సక్రమంగా వసూలు చేయు ఏర్పాటు చేయగలరు. ఎందుకనగా వారి ఆధీన్యములోనే ప్రపంచమంతా విస్తరించిన ముబల్లిగులు, అధికారుల విశాల వ్యవస్థ కలదు. అందు చేతనే దానములను ఖలీఫాలే సక్రమంగా వినియోగించగలరు. విశ్వ వేదికపై జమాత్ అహ్మదియ్యకు తప్ప మరే ఇతర ముస్లిం వర్గానికి ఈ ఏర్పాటు లేదు, ఉండదు. ఇది కేవలం ఖిలాఫత్‌తోనే ముడి పడి యుండును. అల్లాహ్ తాలా హ॥రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి ఖలీఫాను ఇట్లు ఆజ్ఞాపించెను. "వసల్లి అలైహిమ్" విశ్వాసులకై దుఆ చేయుము. మీ దుఆలు వారికి సంతృప్తినిస్తాయి. ఈ ప్రపంచంలో తల్లిదండ్రులు గల బిడ్డలు ఎంతటి అదృష్టవంతులు. వారు వీరికై సానుభూతితో దుఆలు చేయిస్తారు. అహ్మదియ్యా జమాత్ సభ్యులు ఆ పిల్లల కంటే కూడా అధిక అదృష్టవంతులు. ఎందుకనగా వారికై అల్లాహ్ ఖలీఫా నీడ కలదు. వారికై ఆవేదనతో దుఆలు చేయును. కాని ఇతర వర్గాల ముస్లింల వద్ద దుఆలు చేయు వారెవరూ లేరు. వారు ప్రపంచములో ఏ అండా లేని నిస్సహాయ అనాథలు వంటివారు.

ఒకమారు హ॥రత్ ఖలీఫతుల్ మసీహ్ స్సాలిస్ రహ్మహుల్లాహు తఆలా తనకు జమాత్ సభ్యుల పట్ల గల అత్యంత ప్రేమ, వారికై తాను చేయు దుఆలను ప్రస్తావించుచు ఇట్లు తెలిపిరి. "నేను మీ లోని, మీ వలె ఒక మానవున్ని అల్లాహ్ తాలా నా హృదయంలో మీలో ప్రతి ఒక్కరి పట్ల కలిగించిన ప్రేమను మీరు అంచనా వేయలేరు. సాష్టాంగములో నేను కొన్ని సార్లు జమాత్‌కై, జమాత్ సభ్యులకై ఇలా దుఆ చేస్తాను. ఓ దేవుడా! నాకు దుఆకై ఉత్తరం వ్రాయాలని ఉన్నా అలసత్వంతో రాయలేక పోయిన వారి కోర్కెలను తీర్చుము. ఓ దేవుడా దుఆకై ఎవరైతే నాకు ఉత్తరం రాయలేదో, రాయాలని భావించలేదో వారు ఇబ్బందుల్లో యున్ననూ లేదా వారికి ఏదైనా అవసరం ఉన్నచో నీవు వారి ఇబ్బందులను దూరం చేసి వారి అవసరాలను తీర్చుము"

**(అల్ ఫజల్ రబ్వాహ్ 12 డిసెంబరు 1966)**

హ॥రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్ ఖామిస్ బినస్రహిల్ అజీజ్ ఇట్లు తెలిపినారు. "ప్రపంచ ఏ నాయకుడు అనారోగ్యవంతుల కొరకు దుఆ చేయును. ఏ నాయకుడు ఆడపిల్లల వివాహ సంబంధాల పట్ల ఆవేదన చెందుచూ దుఆ చేయును ఏ నాయకుడికి పిల్లల విద్య పట్ల చింత ఉండును. ప్రభుత్వం పాఠశాలలు తెరిచి బోధన ఏర్పాట్లు చేస్తుంది కానీ పిల్లల చదువు పట్ల ఆరోగ్య, వివాహాల పట్ల చింత కేవలం ఖలీఫాకే యుంటుంది. ప్రపంచంలో విస్తరించి ఉన్న అహ్మదీయుల ఏ సమస్య అయినా గమనించి పరిష్కరించుటయే గాక ఖలీఫా అల్లాహ్ ముందు సాగిలపడి దుఆలు చేయును. నేను, నా పూర్వ ఖలీఫాలు ఇలాగే చేసినారు. ఇక్కడ నేను కొన్ని ఉదాహరణలు తెలిపినాను. అల్లాహ్ తాలా అనేక పనులను ఖలీఫాకు అప్పగించినాడు. వాటిని నెరవేర్చాలి. నేను నిద్రించుటకు ముందు ఊహా రూపంగా చేరి వారికై నిద్రించు మరియు మెలకువతో ఉండి దుఆలు చేస్తూ చేరని దేశము ఏదీ లేదు. నేను దయ చూపుతున్నానని వీటిని తెలుపుట లేదు. ఇది నా విధి. అల్లాహ్ తాలా నా ఈ విధిని సక్రమంగా నిర్వర్తించు భాగ్యాన్ని ప్రసాదించుగాక"!

**(ఖుత్బా జుమా 06.06.2014)**

అల్‌హమ్దులిల్లాహ్ హ॥రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రహిల్ అజీజ్ జమాత్ సభ్యుల కొరకు దుఆలు చేయుదురు. వారి దుఆలు సభ్యులకు శాంతిని, సంతృప్తినిస్తాయి. దీనిని ప్రతి అహ్మదియ్యుడు గమనించినాడు.

సెప్టెంబర్, 2014 కశ్మీర్‌లో తీవ్ర వరదలు రావటం వల్ల అనేక మంది చనిపోయారు. వర్షం ఎడ తెరిపి లేకుండా కురవ సాగింది. ప్రతి వ్యక్తి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళుటకు ప్రయత్నించుచుండెను. ఒక చోట వరద అంతకంతకు పెరిగి తీవ్రరూపం దాల్చుట వల్ల నదిపై గల ఒక కరకట్ట తెగిపోవు ప్రమాదం ఏర్పడింది. అంతటి భయానక స్థితిలో ఖాదియాన్ ద్వారా హుజూర్ అన్వర్‌తో దుఆ చేయవలసినదిగా కోరినారు. ఈ విన్నపముతో జమాత్ సభ్యులు ప్రశాంతతను పొందినారు. వారి ఖలీఫా వారికై దుఆలు చేస్తున్నారని, విశ్వ దుఆలు విను ప్రభువు వారి దుఆలను స్వీకరిస్తాడని సభ్యుల హృదయాలు భావించాయి. అలాగే జరిగింది. కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం నెమ్మదించి గంట గంటన్నరలోనే పూర్తిగా ఆగిపోయింది. వరద నీరు తగ్గుముఖం పట్టింది. మరియు అల్లాహ్ తాలా నది కరకట్ట తెగకుండా రక్షించినాడు.

ఓ మా ముస్లిం సోదరులారా! ప్రశాంత హృదయంతో మీరు ఖుర్‌ఆన్ మజీద్‌పై ఆయత్‌ను పఠించండి. "వసల్లి అలైహిమ్ ఇన్నసలాతక సకనుల్లహుమ్" ఓ రసూల్, ఖలీఫా మీరు విశ్వాసులకై దుఆలు చేయండి. మీ దుఆలు వారికి ప్రశాంతతను ఇస్తాయి. మీకు ప్రశాంతతను, సంతృప్తిని కలిగించు దుఆలు చేయువారు మీ దృష్టిలో ఎవరున్నారు ? ఆపదలలో, కష్టాలలో మీ గాయాలకు మందులా పనిచేయు దుఆలు చేయువారు ఎవరున్నారు ? ఎవరూ లేరు.

అల్‌హమ్దులిల్లాహ్ అహ్మదియ్య జమాత్ సభ్యులకు హ॥రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్‌ఖామిస్ నస్రహుల్లాహ్ తాలా ఉన్నారు. వారి కొరకు దుఆలు చేయును. మరియు వీరి దుఆలే సభ్యులకు ప్రశాంతతను కలిగిస్తాయి. అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ మజీద్‌లో రసూల్ కరీమ్ సల్లల్లాహు అలైహి వసల్లం, ప్రతి ఖలీఫాను ఇలా ఆజ్ఞాపించారు. అనగా ముఖ్య విషయాలలో వారితో సంప్రదింపులు జరుపుచుము. కావున నీవు ఏదైనా నిర్ణయం తీసుకున్నచో అల్లాహ్‌నే నమ్ముము.

ఖుర్‌ఆన్ మజీద్ ఈ ఆజ్ఞ శాశ్వతమైనది. ఈ యుగంలో అహ్మదియ్యా జమాత్ తప్ప మరే వర్గము వారు తమలో అల్లాహ్ తాలా ఏర్పరచిన ఖలీఫా ఉన్నారని ప్రకటించలేరు. ఇస్లాం, ముస్లిముల సమస్యల పరిష్కారానికి అభిప్రాయాలు సేకరించి, వాటిని ప్రపంచమంతా ఆచరింపజేయగలరు. ఈ ఆయత్ దీనినే సూచిస్తుంది. ముసల్మానులలో అనేక సంస్థలు యున్నవని ముందే తెలిపియున్నాను. ఉదా : ఒఐసి, రాబ్తా ఆలమె ఇస్లామి, జామఅతు ద్వౌలతుల్ అరబియా ఏ ఒక్క సంస్థకు స్పష్టమైన నిర్ణయం తీసుకుని దానిని అమలుపరిచే శక్తి లేదు. ఇప్పటి వరకు వారు తీసుకున్న నిర్ణయాలన్నిటిని అధిక ముస్లింలు తిరస్కరించారు. అల్లాహ్ దయ వల్ల కేవలం అహ్మదియ్య జమాత్‌కే ఈ అదృష్టము కలదు. హ॥రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలాను అల్లాహ్ తాలాయే ఎన్నుకున్నారు. మరియు అహ్మదియ్య జమాత్‌లో అభిప్రాయ సేకరణ వ్యవస్థ కలదు. ముఖ్య విషయాలలో వీరు అభిప్రాయాలను సేకరించి దైవాజ్ఞతో స్పష్టమైన నిర్ణయం తీసుకున్నప్పుడు జమాఅత్ ప్రతీ సభ్యుడు దానిని ఆచరించుటకు ప్రయత్నించును. తన బాధ్యతలను నెరవేర్చి ఖలీఫా పిలుపుపై నేను హాజరైనానని అంటాడు.

కావున హ॥రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఒక సందర్భములో ఇలా తెలిపిరి. "నా పిలుపుతో ప్రతీ త్యాగానికి సిద్ధమగు హృదయాలను అల్లాహ్ తాలా నాకు అందించినాడు. నేను వారిని సముద్రములో దూకమని ఆజ్ఞాపించినచో వారు సముద్రములో దూకుటకు సిద్ధముగా యున్నారు. నేను వారిని పర్వతపు శిఖరాల నుండి దూకమన్నచో వారు పర్వతపు శిఖరాల నుండి దూకుదురు. నేను వారిని మండుతున్న అగ్ని గోళాలలో దూకమని తెలిపినచో వారు మండుతున్న అగ్ని గోళాలలో దూకి చూపుతారు. ఇస్లాంలో ఆత్మహత్య (హరామ్) నిషిద్ధం కానిచో అందుకు ఉదాహరణగా జమాత్ సభ్యులు వంద మందిని తమ కడుపులో చురకత్తిని పొడుచుకుని చనిపొమ్మని ఆజ్ఞాపించేవాడిని. వెంటనే ఆ 100 మంది తమ కడుపులో చురకత్తిని పొడుచుకుని చనిపోయేవారు. అల్లాహ్ తాలా నన్ను ఇస్లాం సహాయార్థం, ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరును నిలుపుటకై ఎన్నుకున్నాడు'

(అల్‌ఫజల్ 18.2.1958)

దీని నుండి ఇతర ముస్లిం వర్గాలు దూరంగా ఉన్నాయి.

☆☆☆☆☆

**దైవ శిక్ష నుండి మోక్షము పొందు, క్షమాపణ, మంచి ముగింపు, దైవ వాగ్దానము పూర్తి అగుటకు, ప్రళయ దినమున అవమానము నుండి తప్పించుకొనుటకు దుఆ**

హ॥రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హా ఇట్లనిరి. ఈ దుఆలు అవతరించినప్పుడు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం రోధించుచు నమాజ్ ప్రారంభించిరి. వారికి నమాజ్ సమాచారమందించుటకు హ॥రత్ బిలాల్ (రజి.) వచ్చినప్పుడు రోధనకు కారణము అడిగిరి. అప్పుడు వారిట్లు తెలిపిరి. రాత్రి ఈ సూక్తులు నాపై అవతరించినవి. ఈ సూక్తులను చదివి వీటి గూర్చి ఆలోచించనివాడు ఎంతో దౌర్భాగ్యుడు. రోజు రాత్రి ఆంహ॥రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సూక్తులను పఠించేవారని కథనముల ద్వారా తెలియుచున్నది. ఆలె ఇమ్రాన్ అధ్యాయములోని చివరి సూక్తులను రాత్రి చదివిన వ్యక్తికి రాత్రంతా నమాజ్ చదివినంత పుణ్యము లభించును. (తఫ్సీరె ఖుర్తబీ సంపుటి 4 పుట 310)

رَبَّنَا مَا خَلَقْتَ هٰذَا بَاطِلًا سُبْحٰنَكَ فَقِنَا عَذَابَ النَّارِ

(ఆలె ఇమ్రాన్:192) అనగా ఓ మా పోషకుడా! నీవు దీనిని (విశ్వాసమును) ఉద్దేశ రహితముగా పుట్టించలేదు. పవిత్రుడవు నీవు. కనుక నరకాగ్ని శిక్ష నుండి మమ్ము రక్షింపుము. (అని ప్రార్థింతురు.)

**దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైద్రాబదాద్**

# జుమా ప్రసంగము

పశ్చిమ లేదా అభివృద్ధి చెందిన దేశాలలో బలమైన రాజకీయ పార్టీలు లేదా కుల మరియు జాతీయతను ఆశించు రాజకీయ పార్టీలు రోజు రోజుకు తమ ప్రాబల్యమును లేదా ప్రాముఖ్యతను పెంచుకొనుటను మనము నేడు చూస్తునే ఉన్నాము. ప్రస్థుత ప్రభుత్వములు అనగా లెఫ్ట్ పార్టీల ప్రభుత్వములు అనబడే వీటి వలనే ఇదంతయు జరుగుచున్నదని విశ్లేషకులు తమ అభిప్రాయములను వ్యక్త పరుస్తున్నారు. వీరి ఇమిగ్రేషన్ ఫాలసీల వలన ఇదంతయు జరుగుచున్నది. ఇవియే గాకా మరి కొన్ని కారణాలు కూడ ఇందుకు గలవు.

వారు మన సాంప్రదాయాలకు, సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలని ఆశించడం లేదు. అంతేగాకా వీరు తమ ధర్మమును, తమ సాంప్రదాయాలను కొనసాగించుచున్నచో వీరి వలన మనకు ప్రమాదం పోంచియున్నది. ముసల్మానుల మస్జిద్ యొక్క మీనారుల వలన మనకు ప్రమాదం పోంచియున్నది. వారి మహిళలు వేసుకునే ముసుగు వలన మనకు ప్రమాదం పోంచి యున్నది. వారి మహిళలు మన పురుషులతో కరాచాలం చేయనిచో లేదా వారి పురుషులు మన మహిళలతో కరాచాలం చేయనిచో మనకు వారి వలన ప్రమాదం పోంచి యున్నది అని చిత్ర విచిత్రముగా మాట్లాడుతుంటారు.

దురదృష్ట మేమిటనగా, ముసల్మానులకు నష్టము వాటిల్లిన ప్రతి సారి, అది కేవలం ముసల్మానుల స్వీయ కృతాపరాదం వలన, వారి దేశ ద్రోహం వలన, వారి ఎత్తుగడల వలన, పరస్పరం హక్కులను చెల్లించుకోకపోవడం వలన, స్వీయ ప్రయోజనాలకు జాతి, ధర్మ ప్రయోజనాలపై ప్రాధాన్యత ఇవ్వడం వలనే నష్టము వాటిల్లినది. ఇస్లాం బోధనలను వీడి, తమ లక్ష్యమును మరచిపోవడం వలన ఈ నష్టము వాటిల్లినది. తమ ఆధ్యాత్మిక స్థితిగతులను మేరుగు పర్చుకొనుచు, అల్లాహ్ తాలా మరియు ఆ( హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను శిరసా వహించుటకు బదులు వీరు ప్రాపంచిక పేరు ప్రఖ్యాతల కోసం, ప్రపంచముపై గల అత్యాశ వలన, అధికారుల ప్రయోజనాల కోసం, , రాజకీయ నాయకుల మరియు ధార్మిక పండితులకు లాభం చేకూర్చుడం కోసం ఇస్లాం ధర్మ సేవ అనే ముసుగులో ముస్లిం సమాజాన్ని మిక్కిలి అంధాకారములోకి నెట్టివేసారు. నేటికి నెట్టివేస్తున్నారు.

నేడు ముస్లింల పరిస్థితి కూడ చాలా విచిత్రముగా తయారైనది. ఒకవైపు పేరు గాంచిన మౌల్వీల వర్గం లేదా ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడుచున్న వర్గం వీరు ఇస్లాం పేరున తమ వారిలో, ఇతరులలో ఒక రకమైన పీడనాన్ని సృష్టించారు. మరికొందరు పశ్చిమ దేశాల సంస్కృతికి అలవాటు పడి ఇస్లాం ధర్మ అవగాహన నుండి పూర్తిగా దూరముగా ఉన్నారు. విశ్వాసంతో ఇస్లాం బోధనలను ప్రపంచము ముందు ప్రవేశపెట్టుటకు బదులు అసంతృప్తిని లేదా భయమును వ్యక్తపర్చుతున్నారు. మరికొందరు ఇస్లాం బోధనల విశిష్టతలను ప్రపంచానికి పరిచయం చేసే బదులు ప్రపంచీకులు తప్పడు సంభాషణలకు మద్దతు పలుకుచున్నారు.

“ గుర్తుంచుకొనుము ఏ వ్యక్తి అయితే కఠినత్వమును ప్రదర్శించునో, ప్రకోపంనకు గురి అవునో వారి నాలుక నుండి విజ్ఞత, వివేకంతో కూడిన జ్ఞానం కనుమరుగవును. ప్రత్యర్థిని చూసి ఆవేశం పొందు వ్యక్తి హృదయం సమయ స్ఫూర్తి గల విజ్ఞానం నుండి దూరముండును. చేడు ఆలోచనలు గల మేథస్సు, హద్దు అదుపు లేని నోరు మృదు స్వభావపు చెలిమ నుండి దూరం చేయబడును. వివేకం ఉక్రోషం రెండు ఏకం కాలేవు. అతి త్వరగా ప్రకోపమునకు గురిచెందు వారి మేథస్సు మందముగా, అవగాహన రహితముగా యుండును. వారికి ఏ విషయంలోను విజయము, సహకారము ప్రాప్తి చెందవు. కోపం అర్థ పిచ్చితనంనకు నిదర్శనము. ఇది పెచ్చుమీరినచో పూర్తిగా పిచ్చివారుగా కూడ మారవచ్చును. ”

“ఇస్లాం రక్షణ కొరకు, సత్యాన్ని బహిర్గతము చేయుట కొరకు ముందుగా నీవు స్వచ్ఛమైన ముస్లింగా, ఆదర్శవంతునిగా నిలువుము. ఆ తరువాత ఇస్లాం విశిష్టతలను, అద్భుతాలను ప్రపంచములో వ్యాపింపజేయుము. ”

అల్లాహ్ తాలా మనకు అందుకు అనుగుణముగా మన జీవితాలను కొనసాగించు అవకాశమును కల్పించు గాకా!, స్వచ్ఛమైన ముసల్మానుల వలే ఆదర్శవంతులుగా తీర్చిదిద్దు గాకా!, వ్యతిరేకత ఉన్నా కూడ ఇస్లాం విశిష్టతలు, మహిమలను ప్రపంచమంతట వ్యాపింపజేయు వారలను చేయుగాకా!, మనలో ప్రతి ఒక్కరిని ఇస్లాంను రక్షించువారలుగా మరియు సత్యమును నిర్భయముగా బహిర్గతము పర్చువారలను చేయుగాకా!

**సయ్యిద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 17 మార్చి 2017 (17 షహాదత్ 1396 హి.షు) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

పశ్చిమ లేదా అభివృద్ధి చెందిన దేశాలలో బలమైన రాజకీయ పార్టీలు లేదా కుల మరియు జాతీయతను ఆశించు రాజకీయ పార్టీలు రోజు రోజుకు తమ ప్రాబల్యమును లేదా ప్రాముఖ్యతను పెంచుకొనుటను మనము నేడు చూస్తునే ఉన్నాము. ప్రస్థుత ప్రభుత్వములు అనగా లెఫ్ట్ పార్టీల ప్రభుత్వములు అనబడే వీటి వలనే ఇదంతయు జరుగుచున్నదని విశ్లేషకులు తమ అభిప్రాయములను వ్యక్త పరుస్తున్నారు. వీరి ఇమిగ్రేషన్ ఫాలసీల వలన ఇదంతయు జరుగుచున్నది. ఇవియే గాకా మరి కొన్ని కారణాలు కూడ ఇందుకు గలవు. కాని వీటన్నింటిని తీసుకవచ్చి చివరికి ముసల్మానులకే అట్టగట్టడం జరుగుతుంది. ఈ దేశాలలో వీరిని రాకుండా అడ్డుకోవాలని కొందరు తమ అభిప్రాయములను వ్యక్త పర్చుచున్నారు. ఎందుకనగా వీరు మన సాంప్రదాయలను అలవర్చుకోలేరు. వేరుగా ఉంటారు. తమ ధర్మమైన ఇస్లాంనే అనుసరిస్తుంటారు. వారి దృష్టిలో ఈ ధర్మము హింసను ప్రేరేపించు ధర్మముగా ముద్రపడినది. లేదా ఒకవేళ వారు మన దేశములో ఉండదలచినచో వారు తమ ధర్మ సాంప్రదాయాలను, కట్టుబాట్లను పూర్తిగా వీడి మన పరిసరాలకు అనుగుణముగా మన సాంప్రదాయాలను అలవర్చుకొవలసి యుండును. ఒకవేళ వారు మన నిబంధనలను పాటించనిచో దాని అర్థం వారు మన సాంప్రదాయాలకు, సిద్దాంతాలకు కట్టుబడి ఉండాలని ఆశించడం లేదు. అంతేగాకా వీరు తమ ధర్మమును, తమ సాంప్రదాయాలను కొనసాగించుచున్నచో వీరి వలన మనకు ప్రమాదం పోంచియున్నది. ముసల్మానుల మస్జిద్ యొక్క మీనారుల వలన మనకు ప్రమాదం పోంచియున్నది. వారి మహిళలు వేసుకునే ముసుగు వలన మనకు ప్రమాదం పోంచి యున్నది. వారి మహిళలు మన పురుషులతో కరాచాలం చేయనిచో లేదా వారి పురుషులు మన మహిళలతో కరాచాలం చేయనిచో మనకు వారి వలన ప్రమాదం పోంచి యున్నది అని చిత్ర విచిత్రముగా మాట్లాడుతుంటారు. ఇక్కడ మన యు-కే లో ఒక్కరిద్దరు రాజకీయ నాయకులు మాత్రమే ఈ విధముగా మాట్లాడుతుంటారు. కాని ఇతర దేశాలలో ఈ అంశాలపై దూమరం రేగుచున్నది. అంతేగాకా ప్రతిరోజు

రాజకీయ నాయకులు ఏదో ఒక అంశంపై ఇలాంటి రెచ్చగొట్టు వాక్యలు చేస్తూనే ఉంటారు. ముసల్మానుల వలన మనకు ప్రమాదం పొంచియున్నదని తెలుపుటకు వారు చూపించు ఆధారం ఏమిటనగా, చూడండి ముస్లిం దేశాలలో రాజ్యాంగ విరుద్ధముమైన కార్యకలపాలు చెలరేగుచున్నాయి. హింసాత్మక కార్యకలపాలు రోజు రోజుకు పేరుగుచున్నవి. అన్నింటిని మించి మన దేశాలలో కొనసాగుచున్న ఉగ్ర కార్య కలాపాలు కూడ అధికముగా ముస్లింల వలనే జరుగుచున్నాయి.

వారి ఇతర అంశాలన్ని ఇస్లాంకు వ్యతిరేకముగానే ఉన్నాయి. కాని దురదృష్టవశాత్తు ముస్లిం దేశాలలో ఉగ్ర కార్యకలపాలు కొనసాగుచున్నందున వారి మాటలు నిజమవుతున్నాయి. ఇక్కడ కూడ దాడులు జరుగుచున్నవి. ఇక్కడ చేయుచున్న ఆరోపణలకు అవకాశం కూడ ముసల్మానులే కల్పించారు. ఎందుకనగా ముస్లిం దేశాలలో ఉగ్రవాద దాడులు రోజురోజుకు పెరుగుచున్నవి. దౌర్జన్యము కూడ చేయుచున్నారు. ఇక్కడ కూడ దాడులు జరుపుచున్నారు.

వాస్తవమేమనగా ఉగ్రకార్యకలాపాలు నిర్వహించు వారికి, ముస్లిం దేశాలలో తిరుగుబాటు చేయువారికి పశ్చిమ దేశాలే ఆయుధాలను సమకూర్చు తున్నారు. తమ లక్ష్య సాధన కోసం, ఇస్లాంకు వ్యతిరేకముగా వారిలో గల అసూయను బహిర్గతము చేసుకొనుటకు కొన్ని శక్తులు ఎంతో వివేకముగా ఆయా అసాంఘీక శక్తులకు సహాయంను అందిస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వాలకు బహిరంగముగా సహాయమును అందిస్తూనే మరోవైపు అసాంఘీక శక్తులకు పరోక్షముగా సహాయ సహకారములు అందిస్తున్నాయి. ఒకవేళ ఇలాంటి రహస్య సహాయ సహకారములు అందనిచో ఏ ప్రభుత్వంతో ఏ అసాంఘీక శక్తి కూడ ఇంత కాలం పోరాటం కొనసాగించదు.

దురదృష్ట మేమిటనగా, ముసల్మానులకు నష్టము వాటిల్లిన ప్రతి సారి, అది కేవలం ముసల్మానుల స్వీయ కృతాపరాదం వలన, వారి దేశ ద్రోహం వలన, వారి ఎత్తుగడల వలన, పరస్పరం హక్కులను చెల్లించుకోకపోవడం వలన, స్వీయ ప్రయోజనాలకు జాతి, ధర్మ ప్రయోజనాలపై ప్రాధాన్యత ఇవ్వడం వలనే నష్టము వాటిల్లినది. ఇస్లాం బోధనలను వీడి, తమ లక్ష్యమును మరచిపోవడం వలన ఈ నష్టము వాటిల్లినది. తమ ఆధ్యాత్మిక స్థితిగతులను మేరుగు పర్చుకొనుచు, అల్లాహ్ తాలా మరియు ఆ॥ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను శిరసా వహించుటకు బదులు వీరు ప్రాపంచిక పేరు ప్రఖ్యాతల కోసం, ప్రపంచముపై గల అత్యాశ వలన, అధికారుల ప్రయోజనాల కోసం, , రాజకీయ నాయకుల మరియు ధార్మిక పండితులకు లాభం చేకూర్చుడం కోసం ఇస్లాం ధర్మ సేవ అనే ముసుగులో ముస్లిం సమాజాన్ని మిక్కిలి అంధాకారములోకి నెట్టివేసారు. నేటికి నెట్టివేస్తున్నారు. నేటి కాలపు పరిస్థితులను అధ్యాయణం చేయుచూ, అల్లాహ్ తాలా వాగ్దానాలను దృష్టియందుంచుకొనుచూ, నేటి పరిస్థితులు ఏమి ఆశించుచున్నాయని ఆలోచించకుండా, అల్లాహ్ తాలా ముందుగా తెల్పినట్లుగా ఇలంటి పరిస్థితులలో విశ్వాసంను కృతికా నక్షత్రము నుండి తీసుకవచ్చి ఇస్లాం పూర్వ వైభవమును నెలకొల్పుచూ, ముస్లింల విశ్వాసాన్ని పటిష్టము చేయు వ్యక్తిని అన్వేషించకుండా ఈ అంశాలన్నింటికి చమరగీతం పాడుతూ, అల్లాహ్ తాలా అవతరింపజేసిన వ్యక్తిని వ్యతిరేకించుటలో ఎంతగా ఉత్సాహం చూపిరనగా ముస్లిం దేశాలలోని ముసల్మానులలోనే గాకుండా ముస్లిమేతర దేశాలలోని ముస్లిమేతరులలో కూడ వారి పట్ల అంతులేని విద్వేషంను, అసూయను, శత్రుత్వంను పుట్టించడం జరిగినది. అంతేగాకా అల్లాహ్ తలా అవతరింపజేసిన ఆ మహానుబావుడిని స్వీకరించిన వారిపై కూడ అంతులేని విధముగా దౌర్జన్యం చేయడమైనది. పాకిస్తాన్‌లో చట్టం ముసుగులో చెప్పలేనంతగా దౌర్జన్యం చేయుచున్నారు. ఆ దేశంలో కొన్ని సంవత్సారాల నుండి అనగా కొన్ని పదుల సంవత్సారాల నుండి దౌర్జన్యం చేయుచున్నారు. కొన్ని ముస్లిం దేశాలలో ముల్లాల భయం వలన, మూర్ఖపు అధికారుల వలన అహ్మదీయులను కష్టాలకు గురి చేయుచున్నారు. లేదా అహ్మదీయులు సమస్యలను ఎదుర్కొనుచున్నారు. కొన్ని చోట్ల పరిస్థితులు మేరుగు పడుచున్నాయి. ఎంత కాలం ఇలా సమస్యలను ఎదుర్కొగలరు?. అల్లాహ్ తాలాయే దయ చూపాలి, ఎల్లప్పడు తన కరుణను చూపాలి. అహ్మదీయులు క్షేమముగా యుండాలి. కాని నేటి కాలంలో వివిధ ద్వీపాలలో గల దేశాలలో అహ్మదీయులపై ఈ దౌర్జన్యము పెరుగుతుంది. పోలీసులు అహ్మదీయులను బంధిస్తున్నారు. న్యాయస్థానాలలో తమకు ఇష్టం వచ్చినట్లుగా తీర్పులు చెబుతూ వారిని జైలుకు పంపుచున్నారు. కొందరికి ఒక సంవత్సరము నుండి మూడు సంవత్సరముల వరకు జైలు శిక్షను విధిస్తున్నారు. అందుకు గల కారణం కేవలం వారు ఈ కాలంలో అవతరించిన ఇమామ్‌ను అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాను సారం విశ్వసించామని ప్రచారం చేసుకోవడమే. జైలులో ఉన్నవారు, జైలు శిక్ష కోసం ఎదురుచుస్తున్న వారు, పోలీసుల ఆధీనంలో ఉన్నవారందరు నుమారుగా 200 పైగానే యున్నారు. వీరందరిపై దౌర్జన్యం చేయుచున్నప్పటికి వీరు మాత్రం తమ విశ్వాసంలో పటిష్టముగానే యుందుమని తెలుపుచున్నారు.

మొత్తానికి అహ్మదీయులందరు మేము ప్రతి అంశంపై అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆదేశాలకు ప్రాధాన్యత నిచ్చేదమని ప్రకటించుకొని, అందుకు అన్ని రకాల త్యాగాలకు సిద్ధముగా ఉన్నచో వారి విశ్వాసమును ఎవరు కదిలించలేరు. కాని ఈ విధముగా దౌర్జన్యం చేయువారు, అది కూడ ఇస్లాం మరియు అల్లాహ్ నామముతో దౌర్జన్యం చేయువారు గుర్తుంచుకోవలసిన దేమనగా పీడిత ప్రజల దుఆలు అల్లాహ్ ఆస్థానంలో చేరుతాయి, తప్పక చేరును. అల్లాహ్ న్యాయస్థానం తన తీర్మాణంను వినిపించినచో ప్రపంచపు మరియు పరలోకపు ఏ శక్తి కూడ వారిని కాపాడలేదు. అందుకే వారు అల్లాహ్ తాలా అధిష్టానంను చూసి భయము నొంద వలెను. అహ్మదీయులపై దౌర్జన్యం చేయుటకు బదులు తమ స్థితిగతులపై ఆత్మ పరిశీలన చేసుకోవలెను. వీరందరు ఇస్లాం యొక్క అందమైన బోధనలకు తలవంపులు తెస్తున్నారు. అల్లాహ్ తాలా వారి జీవిత లక్ష్యమును ఇదేనని తెల్పినాడా?.

ఈ ఉలమాల ఛత్వాలను అనునరించే అధికారులు, న్యాయమూర్తులు, ఖాజీలు ఒకవేళ ఇస్లాం పట్ల ఏ మాత్రం అభిమానంను కల్గియున్నా కూడ, ఇస్లాం ప్రపంచ మంతయు వ్యాపించునని ఒకవైపు అల్లాహ్ తాలా వాగ్దానాలు చేయగా, అందుకు భిన్నముగా వారి నడవడిక ద్వారా ఇస్లాం ఎందుకు అప్రతిష్టతకు గురి అవుచున్నదని ?, అందుకు తగిన కారణాలు ఏమిటి?, ప్రపంచ నలువైపుల నుండి ఇస్లాం ఎందుకు నిందించ బడుచున్నదని వారందరు ఏకమై ఆలోచించేవారు. వీరు ఉగ్ర దాడులతో, హింసాత్మక చర్యలతో విజయమును సాధించెదమని ఆలోచస్తున్నారా?. మారణ హోమం సృష్టించి ఇస్లాంను వ్యాపింపజేయుమని అల్లాహ్ తాలా ఆదేశించినాడా?. ఇస్లాం ధర్మమును ప్రపంచమంతట వ్యాపింపజేయుటకు ఇస్లాం వద్ద ఎలాంటి నిదర్శనాలు, ఆధారాలు లేవా?. కేవలం ఖడ్గం ద్వార వ్యతిరేక వర్గపు ప్రజలను, ఇతర ధర్మాలకు చెందిన వారిని, అమాయక మహిళలను, ఏమి తెలియని పసి పిల్లలను, వృద్ధులను హత మార్చినప్పడే ఇస్లాంకు సేవ చేసినట్లగునా? ఇదే వారి ఆలోచన, అనేక ఉలమాల మరియు హింసా వాదుల ఆలోచనలు కూడ ఈ విధముగానే యున్నాయి. ఇలాంటి వారే అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను తిరస్కరించు వారు. ఇలాంటి చర్యల వలన అల్లాహ్ తాలా తప్పక వారిని తన ప్రకోపానికి గురి చేయును. అహ్మదీయులపై దౌర్జన్యము చేసినంత మాత్రమున, ఇస్లాం నామముపై ఇలాంటి తప్పడు ఆచరణలు ఆచరిస్తున్నందున వారికి ఏనాడు విజయం లభించదు. ఇదంతయు వారు తమ అధికార బలంతో, తమ సంఖ్య బలంతో చేస్తూ విజయము సాధించుచున్నామని కలలు కనుచున్నారు. కాని వారు గుర్తుంచుకోవలసి నదేమనగా ఒకరోజు తప్పక అల్లాహ్ తాలా ఆస్థానంలో హాజరు కావలసియున్నది. అక్కడ వారు చేసిన ప్రతి కర్మకు సమాధానం

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

చెప్పవలసి యున్నది.

నేడు ముస్లింల పరిస్థితి కూడ చాలా విచిత్రముగా తయారైనది. ఒకవైపు పేరు గాంచిన మౌల్వీల వర్గం లేదా ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడుచున్న వర్గం వీరు ఇస్లాం పేరున తమ వారిలో, ఇతరులలో ఒక రకమైన పీడనాన్ని సృష్టించారు. మరికొందరు పశ్చిమ దేశాల సంస్కృతికి అలవాటు పడి ఇస్లాం ధర్మ అవగాహన నుండి పూర్తిగా దూరముగా ఉన్నారు. విశ్వాసంతో ఇస్లాం బోధనలను ప్రపంచము ముందు ప్రవేశపెట్టుటకు బదులు అసంతృప్తిని లేదా భయమును వ్యక్తపర్చుతున్నారు. మరికొందరు ఇస్లాం బోధనల విశిష్టతలను ప్రపంచానికి పరిచయం చేసే బదులు ప్రపంచీకులు తప్పడు సంభాషణలకు మద్దతు పలుకుచున్నారు. అంతేగాకా దీని అర్థం ఇలా ఉండవలసినది కాదు, ఇలా ఉండవలసినదని ఇస్లాం బోధనల విశిష్టతలను గూర్చి తప్పగా ప్రచారం చేయుచున్నారు. వారిలో అల్లాహ్‌పై ఉండవలసిన భయము కన్న ప్రపంచీకుల భయము అధికముగా యున్నది. అదే విధముగా మరి కొందరు రాజకీయ నాయకులు గలరు, వారికి ధర్మముతో ఎలాంటి సంబంధము ఉండదు. వీరు మౌల్వీల పద్ధతుల పట్ల సముఖత చూపించకున్నను తమ అధికారమును కాపాడుకోవడం కోసం ఒకవేళ మౌల్వీల అభిప్రాయమునకు భిన్నముగా నడుచుకున్నచో మౌల్వీలు ప్రజలను తమకు వ్యతిరేకముగా తయారు చేయుదురనే భయముతో, పిరికితనంతో, తమ స్వ ప్రయోజనాల దృష్ట్యా మౌనంను పాటించెదరు. మొత్తానికి ముస్లింలలో గల ప్రతి వర్గం ఏదైతే అల్లాహ్ తాలా పంపిన వారిని తిరస్కరించినదో వారందరు అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆదేశాల నుండి దూరముగా వెళ్లిపోయారు. ధర్మము పేరున తమ వ్యాపారమును వృద్ధి చేసుకోవాలని చూసే మౌల్వీల స్థితి కూడ ఈ విధముగానే యున్నది. ఈ మౌల్వీలు నవూజు బిల్లాహ్ వారు (అ) మసీహ్ మౌవూద్ గా వాగ్దానం చేసి తన వ్యాపారమును కొనసాగించారని వారిపై నిందలు వేస్తున్నారు కాని వాస్తవానికి వారే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వ్యతిరేకిస్తూ తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. వారు చేయుచున్న నిందలకు వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. అందుకే మౌల్వీలు వారి (అ)ని దూషించు చుండడాన్ని మనము చూస్తునే ఉన్నాము. మొత్తానికి వీరందరు ధర్మము ముసుగులో వ్యాపారాలు చేయువారు లేదా ప్రపంచ ప్రయోజనాలు పొందువారు. వీరందరు కేవలం పేరుకే ముస్లింలు, ఇస్లాం స్వచ్ఛమైన బోధనలతో వీరికి ఎలాంటి సంబంధము లేదు.

ఇలాంటి పరిస్థితులలో అహ్మదీయులు ఎంతో క్షుణ్ణంగా ఆలోచించాలి. వారు నేటి కాలపు వాగ్దానను విశ్వసించినప్పుడు వారిపై చాలా పెద్ద బాధ్యత ఉండును. వ్యతిరేకులు వారిపై దౌర్జన్యం చేయుదురు. అదే విధముగా ధర్మమును తిరస్కరించు వారు, దైవమును వ్యతిరేకించు వారు కూడ మనపై దౌర్జన్యం చేయుటకు ప్రయత్నించెదరు. స్వేచ్ఛ పేరుతో తప్పడు విషయాలను ప్రస్తావించినప్పుడు లేదా తప్పడు చట్టాలు రూపొందిస్తున్నప్పుడు మనము వాటిని ఖండించినచో వారు కూడ మనతో శత్రుత్వమును ప్రదర్శించెదరు. ఇలాంటి పరిస్థితులలో మనము మౌనంగానే యుందామా? లేకా మన విశ్వాసంలో బలహీనతను ప్రదర్శిస్తూ వారి సంభాషణలకు మద్దతు పలుకుతూ కూర్చుందామా?, ఒకవేళ మనము కూడ ప్రపంచీకుల వలే నడుచుకున్నచో మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో బైఅత్ చేసి ఏం ప్రయోజనం?. వారు అవతరించి మనకు కేవలం అల్లాహ్ తాలా ఆదేశాను సారముగా, ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ను అనుసరిస్తూ జీవనం కొనసాగించాలని, తమ విశ్వాసంను వృధా చేసుకోకూడదని, ఎలాంటి అలజడులను సృష్టించ రాదని బోధించిరి. అంతే గాకా ఏకేశ్వర వాదం స్థాపించబడుటకు, ఇస్లాం అందమైన బోధనలు ప్రపంచానికి తెలియుటకు మరియు ప్రపంచీకులలో అధికులు ఈ బోధనలను అనుసరించుటకు అల్లాహ్ సందేశమును ప్రపంచమంతయు వ్యాపింపజేయుమని కూడ తెల్పిరి. అందుకోసం అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో మనకు చూపిన మార్గదర్శనంను మనము అనుసరించవలెనని కూడ సూచించిరి.

**ఉద్‌ఉ ఇలా సబీలి రబ్బిక బి హిక్మతి వల్ మౌవూజతి వాజాదిలు హుం బిల్లతి హియ అహసను** (అన్నహల్ :126)

అనగా తమ సంరక్షకుని మార్గం వైపునకు వివేకంతో, మంచి ఉపదేశములతో ఆహ్వానించుము. వారితో ఎంతో ఉత్తమమైన అంశములను గూర్చి చర్చించుము.

అందుకే ప్రచారం కోసం, ఇస్లాం అందమైన బోధనలను వ్యాపింపజేయడం కోసం, ఇస్లాం విశిష్టతల ప్రాధాన్యతను తెలుపడం కోసం ఆధారాలతో సంభాషించడం ఎంతో ముఖ్యం. అంతేగాని నేడు మౌల్వీలు, హింసా వాదులు అనుసరిస్తున్న విధానం మాత్రం అస్సలు సరి కాదు. ఖడ్గం ద్వారా ఇస్లాంను వ్యాపింపజేయాలని అల్లాహ్ తాలా ఎక్కడ కూడ ఆదేశించ లేదు. అంతేగాకా నేడు ధర్మము అనుమతించని విషయాలను మరియు ధర్మము దృష్టిలో విలక్షణాలుగా దిగజారునవే గాకా, పాపములుగా పేర్కొనబడు అంశాలను కూడ కొన్ని ప్రభుత్వాలు, కొన్ని దేశాలు చట్టం పేరున ఆచరింపజేయుటకు ప్రయత్నిస్తున్నాయి. ఒకవేళ మనము ఆయా అంశాలపై చర్చించినచో ఇతర వర్గీయులకు ఆవేశం వచ్చును, అలాంటి స్థితిలో మనము కొంత సమయం వరకు ఆయా అంశాలను ప్రక్కన పెట్టవచ్చును, వారికి సలాంలు తెల్పుచూ అక్కడి నుండి వెళ్లిపోవచ్చును. ఆ సమయంలో ఇదే వివేకవంతమైన చర్య అనబడును. అంతేగాని దీనిని చట్టంగా చేసారు కావున దీనిని గూర్చి చర్చించినచో ఇతర వర్గీయులు ఆవేశపడుదురని మనము వారు చెప్పినట్లే పూర్తిగా వినకూడదు. ఒకవేళ భయముతో గాని, ప్రపంచీకులతో ప్రభావితం చెంది వారి మాటలను వినడం ప్రారంభించినచో ఇది తప్పడు చర్య అనబడును. అలాంటప్పడు మనము కూడ పాపము చేసిన వారమగుదుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: "**జాదిల్ హుం బిల్లతి హియ అహసన్**" సూక్తి యొక్క భావం ఏమనగా మనము పూర్తి సున్నితత్వంను ప్రదర్శిస్తూ తప్పడు విషయాన్ని కూడ అంగీకరించడం కాదు. (తర్యాకుల్ కులూబ్, రూహాని ఖజాయిన్, సంపుటి 15, పుట 305)

కావున పిరికితనం ప్రదర్శించడం వివేకం అనబడదు. వివేకం అనగా స్వచ్ఛమైన విషయమును ఎలాంటి తగువు లేకుండా ఇతరుల ముందు ప్రవేశ పెట్టడం. లేదా పీడనం ఉద్భవించని విధముగా తమ అభిప్రాయమును వినిపించడం. అంతేగాకా ఆ అంశం యొక్క వాస్తవికతను ప్రవేశపెట్టడం.

పిరికి తనం మరియు వివేకంలో గల వ్యత్యాసంను ఒక విశ్వాసి ఎల్లప్పడు గుర్తుంచుకోవాలి. ఏ అంశంను తప్ప అని ఇస్లాం సూచిస్తుందో ఆ అంశంను మనము చర్చించకూడదు, దానిని మనము కూడ తప్పగానే భావించాలి. అదే విధముగా చట్టాన్ని మనము చేతులోకి తీసుకొని పోరాడకూడదు.

ఈ విషయమునే మరోక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి: " నీవు ఎప్పడైన............... ఎవరితోనైన చర్చించుచున్నచో వివేకంతో, సదుద్ధేశముతో, మృదు స్వభావంతో,

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హెూటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ



గౌరవప్రదముగా చర్చించుము. కాని వాస్తవమేమిటనగా చాలా మంది అవివేక మౌల్వీలు కేవలం ఖడ్గం మరియు జీహాద్ ద్వారానే ఇస్లాం ధర్మమును వ్యాపింపజేయుటనే సత్కార్యముగా భావించుకొందురు. అదే విధముగా వారు పరోక్షముగా దాంబికముతో కూడిన జీవితమును జీవించెదరు. అలాంటి వారు చాలా తప్పడు దోరణిలతో కూడిన ఆలోచనలు కల్గియున్నారు. వారి తప్పడు ఆలోచనల వలన ఇతరులలో కల్గే ఆరోపణలు దైవ గ్రంథమునకు చెందవు. వాస్తవానికి సత్యము మరియు ఆధారములు ఎలాంటి ఒత్తిడిని ఆశించవు. పైగా ఒత్తిడి చేయడం అనగా ఆధ్యాత్మిక బలహీనతలను స్వీకరించడం. తన పావనమైన సందేశహరునిపై దైవవాణిని అవతరింపజేసిన పిదప అనగా **ఫస్బిర్ కమా సబర ఉలుల్ అజ్మి** (అల్ అహాఖాఫ్ :36) పట్టుదలను కల్గి యున్న అవతారులందరికి సమానమగునట్లుగా నీవు సహనంను ప్రదర్శించుము. అనగా ప్రవక్తలందరి సహనమును ఏకము చేసినా కూడ అది నీ సహనమును మించి పోకూడదు. **లా ఇక్రా ఫిద్దీన్** (అల్ బఖర : 257) అనగా ధర్మమును స్వీకరించుటలో ఎలాంటి బలవంతము లేదు. **ఉద్‌ఊ ఇలా సబీలి రబ్బిక బిల్ హిక్మతి వల్ మౌఇజతిల్ హసనతి...** అనగా వివేకంతో సదుద్ధేశంతో చర్చించుము, ఎలాంటి ఆవేశంను ప్రదర్శించకుము. **వల్ కాజిమీనల్ ఘైజా వల్ ఆఫీనా అనిన్నాసి** ( ఆలే ఇమ్రాన్: 135) అనగా విశ్వాసి యొక్క విశిష్టత ఏమిటనగా అతడు తన కోపంను మ్రింగును. లేదా అతడు దౌర్జన్యము చేయువారి దాడులను కూడ క్షమించును. దుర్భాషలాడు వారికి దుర్భాషలతో సమాధానం ఇవ్వడు అనే సూక్తులను అవతరింపజేసిన పిదప మరల అతడు నాస్తికులను హతమార్చుము, వారి సంపదలను కొల్లగొట్టుము, వారి గృహాలను పాడుబడిన గృహాలుగా మార్చుమని ఎలా ఆదేశమును నివ్వగలడు. ఇస్లాం ఆరంభములో కేవలం ఏవరైతే దౌర్జన్యము చేయుచూ ఖడ్గంను చేత పట్టినారో వారందరు ఖడ్గంతోనే హతమవడం కోసం దేవుని అనుమతి లభించినది. అంతేగాని ఖడ్గం చేత బట్టుకొని ఇస్లాం వ్యతిరేకులను హతమార్చమని ఎక్కడ వ్రాసి యున్నది?. ఇది కేవలం మూర్ఖపు మౌల్వీల, అవివేకపు ఫాద్రిల అభిమతం మాత్రమే. వారి అభిప్రాయానికి ఇస్లాం సిద్ధాంతాలకు ఎలాంటి సంబంధము లేదు. ”

( తబ్లీఘే రిసాలత్ ( ముజ్ముఆ-ఏ- ఇష్తిహారాత్ ) సంపుటి 3, పుట 194-196) అనుబంధము. ఆధారము తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అన్నహల్ అధ్యాయము సూక్తి : 126)

ఇస్లాంను వ్యాపింపజేయుటకు తమను తామే అర్హులుగా భావించుకునే పేరుగాంచిన మౌల్వీలు, లేదా ఇస్లాం వ్యతిరేక శక్తులు వ్యతిరేకులను హతమార్చుమని ఇస్లాం బోధనలు కలవని ప్రచారం చేస్తుంటారు. వాస్తవానికి ఇలా ఎక్కడ కూడ వ్రాసి లేదు.

ఇవే అసలైన ఇస్లాం బోధనలు, కాని వీటిని ఇతర ముసల్మానులు అనుసరించడం లేదు, లేదా వారికి ఇస్లాంను వ్యాపింపజేయాలనే ఆలోచన కూడ లేదు. అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారిని అవివేక, మూర్ఖత్వం గల మౌల్వీలని పేర్కొనిరి. కాని మనము ముస్లింలలో, ముస్లిమేతరులలో ఈ బోధనలను ప్రచారం చేయాలి. అందుకే ప్రతి అహ్మదీయుడు తమ తమ ప్రాంతాలలో, పరిసరాలలో ప్రచారం చేయుటకు ప్రయత్నించవలెను. ఎందుకనగా గతంలో వీరు అవిశ్వాసులుగా, చాటుగా, మాటుగా జీవితం గడుపుచూ ఇస్లాంను గూర్చి హింసా వాద సిద్ధాంతాలను కల్గి యున్నారు. కాని నేడు వారు బహిర్గతమై ఉగ్రచర్యలకు పాల్పడుచూ, కేవలం ముస్లిమేతరులనే కాకుండ ముస్లింలను కూడ హతమార్చుతూ ఇస్లాంకు కళంకమును అంట గట్టుచున్నారు. అహ్మదీయులకు వ్యతిరేకముగా కూడ ఇలానే ప్రవర్తిస్తున్నారు. కాని ఆశ్చర్యకరమైన అంశం ఏమిటనగా, నేడు ముస్లింలలోని ఒక వర్గము వారు మరొక వర్గంను, ఒక సమూహము వారు మరొక సమూహమును హత మర్చుకొను చున్నారు. ఇలాంటి పరిస్థితులలో అహ్మదీయులపై చాలా పెద్ద బాధ్యత ఏర్పడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక చోట ఇట్లు తెల్పిరి: “ గుర్తుంచుకొనుము ఏ వ్యక్తి అయితే కఠినత్వమును ప్రదర్శించునో, ప్రకోపంనకు గురి అవునో వారి నాలుక నుండి విజ్ఞత, వివేకంతో కూడిన జ్ఞానం కనుమరుగవును. ప్రత్యర్థిని చూసి ఆవేశం పొందు వ్యక్తి హృదయం సమయ స్ఫూర్తి గల విజ్ఞానం నుండి దూరముండును. చేడు ఆలోచనలు గల మేథస్సు, హద్దు అదుపు లేని నోరు మృదు స్వభావపు చెలిమ నుండి దూరం చేయబడును. వివేకం ఉక్రోషం రెండు ఏకం కాలేవు. అతి త్వరగా ప్రకోపమునకు గురిచెందు వారి మేధస్సు మందముగా, అవగాహన రహితముగా యుండును. వారికి ఏ విషయంలోను విజయము, సహకారము ప్రాప్తి చెందవు. కోపం అర్థ పిచ్చితనంనకు నిదర్శనము. ఇది పెచ్చుమీరినచో పూర్తిగా పిచ్చివారుగా కూడ మారవచ్చును. ”

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 126-127, ఎడిషన్ 1985)

అందుకే తెలుపునదేమనగా, కోపం మానవున్ని పిచ్చి వానిగా మార్చునప్పడు అతనిలో వివేకం మందగించును. దీనినే మనము మన వ్యతిరేకులలో తిలకించవచ్చును. మనకు వ్యతిరేకముగా మౌల్వీలు అన్ని చోట్ల ఈ విధముగానే ప్రదర్శిస్తున్నారు. ఈ నడవడికను వారు మన వరకే పరిమితం చేయకుండా, ఇస్లాంకు కూడ కళంకమును అంటగట్టుచున్నారు. కాని మనము ప్రచారం చేసినప్పడు, ఇస్లాం యొక్క శాంతియుత బోధనలను వారికి పరిచయం చేయగా, ఇస్లాం వ్యతిరేక శక్తులు మీరు చెబుతున్నది వాస్తవమే అయినా ప్రపంచములో గల అధిక ముస్లింలు మిమ్ములను ముసల్మానులుగానే స్వీకరించడం లేదు కదా అందుకే మీరు ఇస్లాం ధర్మమునకు ప్రాతినిథ్యం ఎలా వహించగలరని సమాధానం ఇస్తుంటారు.

కావున ఇలాంటి పరిస్థితులలో మనపై చాలెంజ్ అధికముగా యుండును. ప్రతి అహ్మదీయుడు ఈ విషయంలో తన బాధ్యతను గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైన గలదు. వారి ప్రతి ఆచరణ, వాక్కు ఒక ఉదాహరణగా నిలచి యుండవలెను. ఒకవేళ వారు ప్రచారం చేయకున్నను వారి కర్మలు, వారి వాక్కులు ఇస్లాం బోధనలకు అనుగుణముగా యుండవలెను. ప్రచారం చేయుచున్నప్పడు మనము హజ్రత్ అలి (ర) ఉపదేశమును గుర్తుంచుకోవలెను. వారు ఇట్లు తెల్పిరి: హృదయాలకు కొన్ని కోరికలు, ఆకాంక్షలు ఉంటాయి. అందువలనే కొన్ని

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### “అల్లాహ్ ప్రమాణము”

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

సార్లు వారు మన సంభాషణలను వినుటకు సముఖత చూపుతారు, మరి కొన్ని సార్లు వినుటకు సముఖతను చూపరు. అందుకోసమే వారి హృదయ ఆకాంక్షననుసరించి వారి మదిలోకి ప్రవేశించుటకు ప్రయత్నించుము. వారు మన సంభాషణలను వినుటకు సిద్ధముగా ఉన్న సమయంలోనే మన ఉద్దేశమును వారి ముందు వ్యక్త పర్చాలి.

( సేకరణ: నహజుల్ బలాఘా, సంపుటి 4, పుట 470, ఉల్లేఖనం 506)

ఈ విధమైన వివేకమును మనము అనుసరించాలి.

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు మార్గదర్శనం చేయుచూ ఇట్లు తెల్పిరి:

" కావలసినదేమనగా, సంభాషించు వేళలో ఆలోచించుకొని సంక్షిప్తముగా సంభాషించవలెను. పెద్ద పెద్ద వాదోపవాదాలతో ఎలాంటి ప్రయోజనం చేకూరదు. చిన్న పాటి జాతీయ వాక్యమును వదిలినచో అది నేరుగా చెవుల చెంతకు చేరును. మరల సమయం లభించినప్పుడు మరల జాతీయ పదమును వాడవలెను. "

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 119, ప్రచురణ 1985)

మనము క్రమం తప్పకుండా సంప్రదింపులు కొనసాగించినప్పుడే పై విధమైన సమయం లభిస్తుంది. స్వతంత్రము పేరుతో దైవ చట్టముకు విరుద్ధముగా చట్టాలను ఆచరింప జేయుటకు, స్వతంత్రము పేరున అవలక్షణాలను విలక్షణాల పరిధిలోకి తెచ్చుటకు ఇస్లాం వ్యతిరేక శక్తులు ప్రయత్నిస్తున్నాయి. కావున మనము ఎంతో వివేకంతో, క్రమ క్రమముగా సంప్రదింపులు కొనసాగించుతూ, వాటిని ఖండించుటకు ప్రయత్నించవలెను. ఈ విధముగా మనము వాటిని రద్దు చేయించగలము.

నేడు ఆస్ట్రేలియాలో ఒక వర్గం వారు ఇస్లాం వ్యతిరేకతలో ఎంతగా ఉత్సాహం చూపుతున్నారనగా ఒకవేళ ముసల్మాను పురుషులు లేదా మహిళలు ఇతరులతో కరచాలం చేయనిచో వారిని దేశం నుండి తరిమివేయాలని ప్రదర్శనలు చేయుచున్నారు. కొందరు ముసుగుకు వ్యతిరేకముగా ఉద్యమిస్తున్నారు. కొన్ని దేశాలలో మస్జిద్‌లకు గల మీనారులకు వ్యతిరేకముగా పోరాడుచున్నారు. హాలెండ్‌కు చెందిన ఒక రాజకీయ నాయకుడు ముస్లింలందరిని మన దేశాల నుండి తరమి కొట్టాలని ప్రసంగాలు చేయుచున్నాడు. లేదా ఒక ప్రత్యేకమైన దేశ ముస్లింలను తమ దేశాలనుండి వెడల గొట్టాలని ప్రసంగాలు చేయుచున్నాడు. అదే విధముగా అమేరికాకు చెందిన అధ్యక్షుడు కూడ కొన్ని దేశాల ముస్లింలను తమ దేశానికి రాకుండా అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. ఇందుకు కారణం వారిలో గల ఇస్లాంకు వ్యతిరేకమైన ఆలోచనలు. ఈ కారణాలకు కొన్ని ముస్లిం సంస్థల ఆచరణలు కూడ అనుకూలించడం వలన ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ ముస్లిం సంస్థలకు ఇస్లాం స్వచ్ఛమైన బోధనల గూర్చి ఏ మాత్రం అవగాహన లేదు. అందుకోసమే ఈ విషయంలో ప్రతి అహ్మదీ తన పరిధిలో వివేకంతో పని చేయవలెను. జమాఅత్ సభ్యులు అధికముగా ఉన్న ప్రతిచోట జమాఅత్ కార్యక్రమాల నిర్వాహణతో పాటు, ప్రచార కార్యక్రమాలు మరియు ప్రపంచ శాంతి సదస్సుకు చెందిన కార్యక్రమాలను కూడ నిర్వహిస్తూ ఇతరులను కూడ ప్రభావితులను చేయవలెను. ఏ దేశాలలోనైతే ఇస్లాంకు వ్యతిరేకముగా శక్తులు ఏకమవుచున్నవో ఆయా దేశాలలో వాటి శక్తులను నశింపజేయుటకు కేవలం ఒక అహ్మదియ్యా జమాఅత్ మాత్రమే ఒక ప్రణాళిక బద్ధమైన కార్యక్రమమునకు రూపకల్పన చేయగలదు. ఇస్లాం యొక్క అందమైన బోధనలను బహిర్గతము చేస్తూ, ఇస్లాం ప్రచారమును నిర్వహించగల శక్తి ఇతర ముస్లింలకు లేదు. వారిలో అంతటి పటిష్టమైన వ్యవస్థయే లేదు, వారికి అందుకు తగిన జ్ఞానం అంతకన్న లేదు. ఈ కార్యము నేడు కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ముడిపడి యున్న వర్గం ద్వారనే సాధ్యమగునని నిర్ణయించబడినది. కావున ఈ విషయ విశిష్టతను అవగాహన చేసుకోవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి: "ఎంత శక్తివంతముగా అసత్యం సత్యముతో పోటి పడునో అంతకన్న రెట్టింపు శక్తి సత్యమునకు కల్గును. .... సత్యమునకు ఎంత ఎక్కువగా వ్యతిరేకత ఎదురవునో అంత ఎక్కువగా సత్యము తన వైభమును, ఘనతను ప్రదర్శించును. ఇది ఒక సహజ సిద్ధమైన చర్య. మేము స్వయముగా ఈ విషయమును పరిశీలించి చూసాము. ఎక్కడైతే మా గూర్చి అలజడి సృష్టించబడినదో అక్కడే ఒక జమాఅత్ ఏర్పాటు గావించబడినది. ఎక్కడైతే ప్రజలు..... కేవలం ఆలకించి వదిలి వేసారో అక్కడ జమాఅత్ అంతగా అభివృద్ధి చెందలేదు. "

( మల్ఫూజాత్ సంపుటి 5, పుట 310-311)

కావున ఎక్కడైతే అహ్మదియ్యత్‌కు వ్యతిరేకత ఎదురవునో అక్కడే అహ్మదియ్యా జమాఅత్ పరిచయం పెరుగుతుంది. ఫలితముగా అక్కడ జమాఅత్ అభివృద్ధి చెందుతుంది. అల్ జజాయిర్ ప్రాంతాలలో వాఙ్మయుల వలన, మనకు వ్యతిరేకముగా పత్రికలు కథనాలు వ్రాయడం వలన జమాఅత్ మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను గూర్చిన పరిచయం అయినంతగా మన ప్రచారం వలన కూడ పరిచయం ఏర్పడేది కాదు. సహృదయులపై సత్ప్రభావం చూపుచున్నది. అదే విధముగా ముస్లిమేతర దేశాలలో కూడ నేటి ఇస్లాం వ్యతిరేక పరిస్థితులలోనే ఇస్లాం మరియు అహ్మదియ్యత్‌ను గూర్చిన పరిచయాన్ని పెంచాలి. నేను ముందుగా తెల్పినట్లుగా శాంతి ప్రధమైన సందేశమును వ్యాపింపజేయాలి. ఇలా చేయడం వలన ఒక వర్గం వారిలో మనపై వ్యతిరేకత జనించును. కొన్ని చోట్ల ఇందుకు తగిన ఉదాహరణలు కూడ కనువిందు చేస్తున్నాయి. ఇతరులలో, క్రైస్తవులలో కూడ వ్యతిరేకత ప్రారంభమైనది. ఉదా॥ తూర్పు జర్మనిలో కూడ జమాఅత్‌కు వ్యతిరేకముగా జాతీయ వాదులు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాని సహృదయులపై అనుకూల ప్రభావమునే చూపుతుంది. జమాఅత్ పరిచయం పెరుగుతుంది. ఇలాంటి సంఘటనలకు భయమునొందకుండా ఆనందముతో తమ కర్తవ్యములను నిర్వహించుకుంటూ ముందుకు సాగాలి. ప్రతి అహ్మదీయుడు తన ఆచరణల ద్వారా, తన భావాల ద్వారా ప్రచారంలో తప్పక భాగస్వామ్యముడు కావలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: "ఇస్లాం రక్షణ కొరకు, సత్యాన్ని బహిర్గతము చేయుట కొరకు ముందుగా నీవు స్వచ్ఛమైన ముస్లింగా, ఆదర్శవంతునిగా నిలువుము. ఆ తరువాత ఇస్లాం విశిష్టతలను, అద్భుతాలను ప్రపంచములో వ్యాపింపజేయుము. "

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 323, ఎడిషన్ 1985)

అల్లాహ్ తాలా మనకు అందుకు అనుగుణముగా మన జీవితాలను కొనసాగించు అవకాశమును కల్పించు గాకా!, స్వచ్ఛమైన ముసల్మానుల వలే ఆదర్శవంతులుగా తీర్చిదిద్దు గాకా!, వ్యతిరేకత ఉన్నా కూడ ఇస్లాం విశిష్టతలు, మహిమలను ప్రపంచమంతట వ్యాపింపజేయు వారలను






EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 20 APR 2017 Issue No. 16

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

చేయుగాకా!, మనలో ప్రతి ఒక్కరిని ఇస్లాంను రక్షించువారలుగా మరియు సత్యమును నిర్భయముగా బహిర్గతము పర్చువారలను చేయుగాకా! (ఆమీన్).

నమాజ్‌ల తరువాత నేను కొన్ని పరోక్ష జనాజ నమాజ్‌లను చదువించెదను. మొదటి జనాజ గౌ॥ మౌలానా హకీం ముహమ్మద్దీన్ ఖాదియాన్ గారిది, వీరు గౌ॥ ముహమ్మద్ అజీజొద్దీన్ గారి కుమారులు. వీరు 15 మార్చి 2017న 97 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి తాతా గారు హజ్రత్ హకీం మౌల్వీ వజీరొద్దిన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. అంతేగాకా 313 మంది అనుచర వర్గీయులలో ఒకరుగా వీరి నామమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమ రెండు రచనలలో అనగా ఆయినా కమాలాతే ఇస్లాం మరియు జమీమా అంజామే ఆథమ్‌లో కూడ పొందుపర్చిరి. హజ్రత్ మౌల్వీ వజీరొద్దిన్ గారు కాంగ్డాలోని ఒక పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా ఉండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణి ప్రకారం 1905 వ సంవత్సరములో కాంగ్డాలో అతి భయంకరమైన భూకంపం సంభవించినది. ఆ భూకంపంలో వీరు మరియు వీరి విద్యార్థులు మహిమతో క్షేమముగా బయటపడ్డారు. హకీం ముహమ్మదీన్ గారు జూన్ 1920లో హోషియార్ పూర్ జిల్లా, మకీరియాం గ్రామములో జన్మించిరి. లాహోర్‌లో 10 వ తరగతి, ఖాదియాన్‌లో 12వ తరగతి పూర్తి చేసిరి. ఆ తరువాత మున్షి ఫాజిల్ పట్టాను కూడ పొందిరి. మరో రెండు సంవత్సరాలు లాహోర్‌లో గల తబియ్యా కళాశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి అక్కడి నుండి హకీం ఖాజిక్ పట్టాను కూడ పొందిరి. 1939 నుండి 1944 వరకు రైల్వే శాఖలో అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్‌గా ఉద్యోగం చేసిరి. 1943లో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) గారి ప్రోత్సాహం మేరకు తమ జీవితంను అంకితం చేయుటకు అభ్యర్ధన పెట్టుకొనిరి. అందుకు రెండవ ఖలీఫా గారు ప్రస్తుతం మీరు మీ ఉద్యోగమును కొనసాగించుచుతూ ప్రచారం చేయమని ఆదేశించిరి. కాని హుజూర్ గారి జుమా ప్రసంగం ఆలకించిన తరువాత తమ జీవితంను అంకితం చేసి, ఒక ముబల్లిఘ్‌గా సేవలందిచాలనే కోరిక వారిలో అధికముగా ఉండేది. ముందుగా వారు అబ్దుర్రహీం నయ్యర్ గారి వద్ద సహాయకులుగా సేవలందించడం ప్రారంభించిరి. ఆ తరువాత వారిని ముబల్లిఘ్ ఇంచర్జ్‌గా నియమించడం జరిగినది. మొత్తానికి వారికి 25 సంవత్సరముల వరకు వివిధ ప్రాంతాలలో సేవలందించు భాగ్యము లభించినది. 1972లో వారిని ఖాదియాన్‌కు పిలుపించుకోవడం జరిగినది. ప్రారంభములో వీరిని మదర్సా అహ్మదియ్యాలో ఉపాధ్యయులుగా నియమించిరి. ఆ తరువాత 12 సంవత్సరాల పాటు ప్రధానోపాధ్యాయులుగా కూడ సేవలందించిరి. వీరు నాజిం దారుల్ ఖజాగా, మజ్లిస్ అన్సారుల్లాహ్ అధ్యక్షులుగా, సభ్యులుగా, సేవా విభాగపు అధికారిగా కూడ సేవలందించిరి. కొంత కాలం వరకు నాజిం వఖ్ఫే జదీద్‌గా నియమితులైరి. 2011లో వీరు సదర్ అంజుమన్ అహ్మదియ్యకు అధ్యక్షులుగా కూడ నియమితులైరి. 2014 వరకు ఆ బాధ్యతలను వారు చేపట్టిరి. ఈ విధముగా వారి సేవలు చాలా కాలం వరకు, వివిధ శాఖలలో కొనసాగాయి. వీరికి ఇతరుల హజ్ పూర్తి చేయుటకు హజ్ చేయు అవకాశం కూడ లభించినది. ఎంతో శ్రేష్టముగా పవిత్ర ఖుర్ఆన్ పరాయణం చేసేవారు. వారి స్వరం కూడ పెద్దగా ఉండేది. వీరి వసియ్యత్ ప్రారంభములో 1/10 ఉండగా, ఆ తరువాత కాలంలో 1/7, ఆ తరువాత కాలంలో 1/5 వరకు చేరినది. ఎంతో సహృదయులు. ఎంతో వినయ విధేయతలు గలవారు. నిస్వార్ధముగా సేవలందించేవారు. తమకన్న చాలా చిన్న వారి క్రింద కూడ వీరు సేవలు చేసిరి. అల్లాహ్ తాలా వీరికి ఉన్నత స్థానం కల్పించు గాకా!, వీరి సంతానంలోని ముగ్గురు కుమార్తెలు పాకిస్తాన్‌లో ఉండగా, మరో ముగ్గురు కుమార్తెలో భారతదేశంలో గలరు. వీరి ఇద్దరు కుమారులు కూడ జమాఅత్‌కు సేవలందించుచున్నారు. అల్లాహ్ తాలా వారికి కూడ వారి ప్రతిజ్ఞను నెరవేర్చు అవకాశంను, సేవలను అందించు భాగ్యమును కల్పించు గాకా!.

రెండవ జనాజ గౌ॥ ఫజలే ఇలాహి అన్వరీ గారిది, వీరు మాస్టర్ ఇమాం అలి గారి కుమారులు. వీరు మార్చి 4, 2017వ తేదీన 90 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు ఏప్రిల్ 16, 1927లో బేరాలో జన్మించిరి. వీరు 1946 సంవత్సరము ఖాదియాన్‌లో 12 వ తరగతి ఉత్తీర్ణులై, 1947లో జీవితంను అంకితం చేసిరి. ఆ తరువాత వీరు బి. ఎస్.సిలో చేరి, 1950లో పూర్తి చేసిరి. 1951లో జామియతుల్ ముబష్షిరీన్‌లో ప్రవేశం పొంది, ఆ తరువాత సేవలు అందించిరి. 1956లో ముబల్లిఘ్‌గా ఘానాకు పంపించడం జరిగినది. 1960 వరకు వారు అక్కడే ఉండిరి. 1960 నుండి 64 వరకు జామియా అహ్మదియ్యా రబ్వాలో ఉపాధ్యాయులుగా నియమితులైరి. 64 నుండి 67 వరకు పశ్చిమ జర్మనీకి ముబల్లిఘ్ గా నియమితులైరి. 68లో వారిని ఆఫ్రికాలో గల నైజీరియాకు పంపించడం జరిగినది. 1972 వరకు వీరు అక్కడే ఉండిరి. మరల 72 నుండి 77 వరకు జర్మనిలో సేవలందించిరి. 1979 నుండి హదీఖతుల్ ముబష్షిరీన్‌లో సెక్రటరిగా సేవలందించిరి. ఎడిషనల్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ తాలిముల్ ఖుర్ఆన్ గా కూడ సేవలందించిరి. 1982 నుండి 83 వరకు గాంబియాకు ముబల్లిఘ్‌గా వెళ్లిరి. 83 నుండి 86 వరకు మరల నైజీరియాకు వెళ్లిరి. 1986లో తిరిగి పాకిస్తాన్‌కు వెళ్లి ఉపాధ్యాయులుగా సేవలందించిరి. 88లో వీరిని వకాలతే తస్నీఫ్‌లో నియమించిరి. ఇలా వారికి 1988 వరకు సేవలందించు భాగ్యము లభించినది. ఆ తరువాత వారు పదవి విరమణ పొంది, తరువాత వారు జర్మనికి వెళ్లిరి. 1974లో ఏర్పడిన క్లిష్ట పరిస్థితుల సమయంలో అహ్మదీయులను జర్మనీకి పిలుపించి వారికి అక్కడి పౌరసత్వం కల్పించుటలో ఎంతో కృషి చేసిరి, వారి ఈ కృషిని మూడవ ఖలీఫా గారు కూడ కొనియాడిరి. అల్లాహ్ తాలా వారికి ఉన్నత స్థానమును కల్పించుగాకా!, వారి సంతానానికి కూడ సత్కార్యములు చేయు భాగ్యము లభించుగాకా!, వీరు దర్వేషుల వివిధ విశిష్టతలపై అనేక పుస్తకాలు రచించిరి.

మూడవ జనాజ మరాకష్‌కు చెందిన అబ్దుల్లా అగ్గువాల్ గారి కుమారుడైన ఇబ్రహీం గారిది. వీరు జమాల్ అగ్గువాల్ గారి తండ్రి గారు. వీరు 10 మార్చి 2017న 81 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్ .వీరు 2000 సంవత్సరములో బైఅత్ చేసిరి. వీరి శ్రీమతి వీరి కన్న ముందే బైఅత్ చేసిరి. వీరి శ్రీమతి గారే వీరిని బైఅత్ చేయుటకు సిద్దము చేసిరి. అధికముగా వీరు ఎం.టి.ఏ తిలకించేవారు. క్రమం తప్పకుండా నమాజ్ సల్పేవారు, పవిత్ర ఖుర్ఆన్ పారయణం చేసేవారు. కుటుంబ సభ్యులందరితో ఎంతో ప్రేమగా వ్యవహరించేవారు. పిల్లల సంరక్షణలో ఏనాడు కఠినత్వమును ప్రదర్శించలేదు. తమ కుటుంబమును, కుటుంబ సభ్యులను ఐక్యమత్యముగా ఉండునట్లు చేసిరి. ధాన ధర్మాలు, క్షమాగుణం వీరి ప్రత్యేకత, ఆర్థిక పరంగా వెనుకబడిన తన సోదరులను తన వ్యాపారంలో భాగస్వాములను చేసుకొని వారిని వృద్ధిలోకి తీసుక వచ్చిరి. అతిథి మర్యాధలు చేసేవారు. జమాఅత్ అతిథుల రాకను ఎంతో సంతోషించేవారు. యవ్వనం నుండే వారిలో విశ్వసనీయత గలదు. వీరు ఎవరి వద్ద పని చేసిన కూడ వారు తమ పూర్తి సామాగ్రిని, ధనమును వీరికే అప్పగించి నిర్భయముగా వ్యాపారం చేసుకునేవారు. చివరి క్షణంలో అనారోగ్యం వలన పదే పదే నమాజ్‌లను గూర్చి అడిగి తెలుసుకునే వారు. అల్లాహ్ తాలా వీరికి ఉన్నత స్థాయిని అందించుగాకా!, వీరి కుటుంబ సభ్యులకు సహనంను అందించు గాకా!, ఖిలాఫతే అహ్మదియ్యా మరియు జమాఅత్‌తో అనుబంధమును పెంచుగాకా!. (ఆమీన్) . ☆☆☆☆☆

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz